# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

సోమవారం 26.10.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## హైదరాబాద్ బస్సు ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త

### రూ.600కే అపరిమిత ప్రయాణం



**హైదరాబాద్, అక్టోబర్ 25:** నగర ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పిం ది. వారం పాటు అపరిమిత బస్సు ప్రయాణం కోసం వీక్లీ పాస్ తెచ్చింది. రూ.600కే ఈ పాస్ కొనుగోలు చేసి గ్రేటర్ పరిధిలో ఏడు రోజుల వరకూ బస్సులో ఎన్నిసార్లు అయినా ప్రయాణం చేయ వచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. బడ్జెట్ ఫ్రెండ్లీ సిటీ బస్సు ప్రయాణం కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఈ వీక్లీ పాస్‌తో గ్రేటర్ పరిధిలోని ఏసీ బస్సులతో పాటు అన్ని రకాల సిటీ బస్సులో అపరిమితంగా ప్రయాణించవచ్చు. అయితే పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు మాత్రం ఇవి వర్తించవు. ఈ పాస్‌లు నగరంలోని అన్ని ఆర్టీసీ కౌంటర్లలో అందుబాటులో ఉన్నా యని అధికారులు చెప్పారు. వీటిని కొనుగోలు చేసిన మొదటి రోజు నుంచి ఏడు రోజుల వరకు ఇవి చెల్లుబాటు అవుతాయని వెల్లడించారు.

## జేఈఈ మెయిన్ సిలబస్ విడుదల

**ఫిజిక్స్, కెమిస్ట్రీలో 20. గణితంలో 14 చాప్టర్లు**



**హైదరాబాద్ :** ఎంతో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీ ల్లోని బీటెక్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ మెయిన్ సిలబస్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆదివారం విడుదల చేసింది. సెషన్-1, సెషన్-2 రెండింటి సిలబస్‌ను ఖరారు చేసింది. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల వారీగా సిలబస్‌ను సంస్థ వెల్లడించింది. ఈ మేరకు ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో 20, గణితంలో 14 చొప్పున చాప్టర్లున్నాయి. 11,12 తరగతుల ఎన్సీఈఆర్టీ సిలబస్ ఆధారంగా ఈ పరీక్షను నిర్వహిస్తారు. జేఈఈ మెయిన్-1 రిజిస్ట్రేషన్ ప్రక్రియ శనివారం నుంచే ప్రారంభమయ్యింది. విద్యార్థులు నవంబర్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ. 500 ఆలస్య రుసుముతో నవంబర్ 23 నుంచి 26 వరకు ఐప్లై చేయవచ్చు. 27 నుంచి 29వరకు దరఖాస్తుల్లోని తప్పులను సవరించుకోవచ్చు. డిసెంబర్ 30న సిటీ ఇంటిమేషన్ స్లిప్, 2027 జనవరి 13న అడ్మిట్‌కార్డు విడుదల చేస్తారు. పరీక్షలను 20,21,22,23,24,28 తేదీల్లో మూడు గంటలపాటు నిర్వహిస్తారు.

# ఓటును రక్షించండి.. దేశాన్ని కాపాడండి



## నవంబర్ 1న ఇండియా కూటమి మెగా ర్యాలీ

- విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువకులు, వ్యాపారులు తరలిరావాలి
- లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వంపై 'ఓటు చోరీ' ఆరోపణలు చేస్తూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదికగా ఇండియా కూటమి నిర్వహించ తలపెట్టిన మెగా ర్యాలీలో పాల్గొనాలని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభ ప్రతి పక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారు. ఈ ర్యాలీకి విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువకులు, వ్యాపారులు అందరూ తరలిరావాలని కోరారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించారని, నిబంధనలు ఉల్లం ఘించారని, ప్రశ్నలు అడిగిన వారిపై లాఠీచార్జీలు చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓట్లు దొంగిలిస్తున్నారని, ఏ పరిస్థితుల్లోనూ దీన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్చ్ గురించి ప్రజలకు విస్తృతంగా తెలియ జేసేలా ఉత్సాహంగా ప్రచారం చేస్తున్నందుకు బీజేపీకి, దాని మిత్రపక్షాలకు ఆయన వ్యంగ్యంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అవకతవకలు జరిగాయని 'ఓటు చోరీ'కి పాల్పడ్డారంటూ నిరసిస్తూ నిర్వహిస్తున్న 'ఢిల్లీ చలో' మార్చ్ ముగింపు వేడుకగానే ఈ మెగా ర్యాలీ ఉంటుందని ప్రతిపక్ష నేతలు తెలిపారు. ఈ ర్యాలీలో కనీసం పదిలక్షల మందికి పైగా పాల్గొంటారని, ప్రజా స్వామ్యాన్ని అణచివేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఇది బలమైన సం దేశాన్ని ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

మరోవైపు నవంబర్ 1న ఈ ర్యాలీ నిర్వహించడంపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితుల క్షతగాత్ర హృదయాలపై రాహుల్ గాంధీ ఉప్పు చల్లుతున్నారని, సిక్కుల మనోభావాలతో క్రూరమైన చెలగాటం ఆడుతున్నారని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. అంతేకాకుండా ఈ మార్చ్ వల్ల తమ వ్యాపారాలకు నష్టం వాటిల్లుతుందని కొన్ని వ్యాపార వర్గాలు కోరినప్పటికీ రాహుల్ గాంధీ పట్టించు కోకుండా దీన్ని కొనసాగిస్తున్నారని బీజేపీ ఆరోపించింది.

## భారీ ర్యాలీకి మాస్టర్ ప్లాన్

**30నుంచి ఢిల్లీలో ఉండాలి**

**కాంగ్రెస్ ఎంపీలకు ఖర్గే ఆదేశం**

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్ష ఇండియా కూటమి చేపడుతున్న నిరసనలను ఉధృతం చేసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు మూడు రోజుల పాటు ఢిల్లీలోనే అందుబాటులో ఉండాలని పార్టీ ఎంపీలను కోరారు. భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పనితీరుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ ఆదేశాలు జారీ చేశారు. పార్టీ ఎంపీలకు పంపిన సందేశంలో అక్టోబర్ 30, 31, నవంబర్ 1 తేదీల్లో ఢిల్లీలో ఉండాలని ఖర్గే సూచించారు. 'ఓటు చోరీ' ఆరోపణలు, భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించి వెలుగులోకి వచ్చినట్లు ప్రతిపక్షాలు పేర్కొంటున్న అక్రమాలపై కొనసాగుతున్న నిరసనల నేపథ్యంలో ఎంపీలంతా అందుబాటులో ఉండాలని ఆ సందేశంలో పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న ఎయిర్‌షో

**తిలకించిన ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్, ఆనందీ బెన్, సీఎం యోగి ఆదిత్యనాథ్**



**వారణాసి:** సొంత నియోజకవర్గం వారణాసిలో భారత వైమానిక దళం(ఐఏఎఫ్) ఆదివారం నిర్వహించిన భారీ ఎయిర్ షోను ప్రధాని మోదీ స్వయంగా హాజరై తిలకించారు. 'వింగ్స్ ఆఫ్ గాంజెస్'పేరుతో నమోఘాట్ వద్ద జరిగిన ఈ షోలో కీలకమైన ఐఏఎఫ్ బృందాలు గంగా నదిపై ఆకాశంలో ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలను ప్రదర్శించాయి. ఐఏఎఫ్ 94వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు కొనసాగిన విన్యాసాలకు ఆఖరు రోజైన ఆదివారం ప్రధాని మోదీతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. తెల్లని ఎయిర్ ఫోర్స్ క్యాప్, నల్ల కళ్లద్దాలు ధరించి ప్రధాని మోదీ దాదాపు గంటపాటు కొనసాగిన విన్యాసాలను తిలకించారు. ఈ విన్యాసాల్లో సుఖోయ్--ఎంకేఐ, దేశీయంగా రూపుదిద్దుకున్న తేజస్, ఎల్‌సీహెచ్ ప్రచండ్ యుద్ధ విమానాలతోపాటు, హెలికాప్టర్లు పాల్గొన్నాయని ఓ అధికారి తెలిపారు. కాశీ ఫార్మేషన్‌లో భాగంగా మూడు కిరణ్ విమానాలు వీ ఆకారంలో ఏర్పడి ఆకాశంలో మువ్వన్నెలను సాక్షాత్కరింప జేయగా, జనం కేరింతలు కొట్టారు. అదేవిధంగా, ఎంఐ--17 హెలికాప్టర్లు జాతీయ జెండాను ఆకాశంలో ఎగురవేసి ఓంకార్ ఫార్మేషన్‌తో కనువిందు చేశాయి. విన్యాసాల్లో రఫేల్, సుఖోయ్, మిరాజ్ 2000, తేజస్, మిగ్--29, జాగ్వార్‌లతోపాటు రవాణా విమానం, పలు హెలికాప్టర్లు పాలుపంచుకున్నాయని, వైమానిక దళం కార్యాచరణ సన్నద్ధతను చాటాయని అధికారులు వివరించారు. సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం, సారంగ్ హెలికాప్టర్ ఆకాశంలో ప్రదర్శించిన విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా కొందరు త్రివర్ణ పతాకాలను చేబూని భారత్ మాతా కీ జై, వందే మాతరమ్ అంటూ చేసిన నినాదాలతో గంగా ఘాట్లు ప్రతిధ్వనించాయి. ఎయిర్ షోను తిలకించేందుకు వచ్చిన వారి కోసం పలు ప్రాంతాల్లో టెంట్లు ఏర్పాటు చేశారు. మోదీని ఆహ్వానించేందుకు పోలీస్ లైన్స్ నుంచి నమో ఘాట్ వరకు బారులు తీరిన ప్రజలుహర హర మహాదేవ, జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. బీజేపీ కార్యకర్తలు ప్రధానిపై పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన హెలికాప్టర్‌లో మిర్జామురాద్‌కు చేరుకున్నారు. మిర్జా మురాద్ ప్రాంతంలో వస్త్ర తయారీ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా 300 మంది మహిళలతో ముచ్చటించారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లోనే పోలీస్ లైన్స్‌కు, అటు నుంచి రోడ్డు మార్గంలో నమో ఘాట్‌కు వచ్చారు.

## సింగరేణిని బలోపేతం చేస్తాం

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, అక్టోబరు 25 :** సింగరేణిని మరింత బలోపేతం చేస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సింగరేణి అభివృద్ధి, సంస్థను మరింత బలోపేతం చేసే అంశాలపై తాము ప్రత్యే కంగా దృష్టిసారించామని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో సింగరేణి జనరల్ మేనేజర్లతో భట్టి విక్రమార్క ఆదివారం ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహిం చారు. సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి అధ్యక్ష తన ఈ సమావేశం జరుగుతోంది. సిం గరేణిలోని మొత్తం 66 మంది జనరల్ మేనేజర్లతో ఈ సంస్థ పనితీరుపై ప్రత్య క్షంగా భట్టి విక్రమార్క చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి సాధించిన ప్రగతిని అధికారులు.. భట్టి విక్రమార్కకు వివరించారు. జ నరల్ మేనే జర్ల విధులు, బాధ్యతలు, క్షేత్ర స్థాయి పనితీరుపై ఉప ము ఖ్యమంత్రి ఆరా తీశారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, సాధించిన ఉత్పత్తిపై అధికారులతో సమీ క్షించారు. బొగ్గు రవాణా, రేకుల లభ్యత, డిస్పాచ్ వివరాల గురించి ఆయన మాట్లాడారు. ఓపెన్‌కాస్ట్, భూగర్భ గనుల్లో ఉత్పత్తి పరిస్థితులపై సమీక్షించారు. బొగ్గు ఉత్పత్తి పెంపు, రవాణా వేగవంతం, లక్ష్యాల సాధనపై అధికారులతో చర్చిం చారు. సింగరేణి భవిష్యత్ విస్తరణ, కొత్త గనుల అభివృద్ధి ప్రణాళికలపై సమాలో చనలు చేశారు. సంస్థ ఉత్పాదకత, సామ ర్థ్యం పెంపు, కార్యాచరణ మెరుగుదలపై భట్టి విక్రమార్క..



అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### రెండేండ్ల తర్వాత మేమే వస్తాం..

# అందరి లెక్క తేలుస్తాం

**పోలీసుల దౌర్జన్యాలతో బీఆర్‌ఎస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరు**

**మూడేండ్లలో రేవంత్‌రెడ్డి సొంతంగా కట్టిన భవనం ఒకటైనా ఉందా?**

**రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం**

**కేటీఆర్ సమక్షంలో ఖైరతాబాద్ మైనార్టీ నేత బిబ్రాన్ షరీఫ్ చేరిక**

**సిటీబ్యూరో, అక్టోబర్ 25:** కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని బీఆర్ ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పోలీసుల దౌర్జన్యాలతో బీఆర్‌ఎస్ కార్యకర్తల మనోధైర్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని, రెండేండ్ల తర్వాత మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, అప్పుడు ప్రతి ఒకరి లెక తేలుస్తామని తలసాని హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనార్టీ నాయకుడు జిబ్రాన్ షరీఫ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు ఈ సందర్భంగా మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీలు మాట్లాడారు. కేసీఆర్ నిర్మించిన కొత్త సచివాలయాన్ని చూసి ప్రపంచమంతా అభినందిస్తుంటే రేవంత్ రెడ్డికి మాత్రం అది నచ్చకపోవడం విడ్డూరంగా ఉందని తలసాని పేర్కొన్నారు. పకనే ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కూర్చుని కేసీఆర్‌ను తిట్టడానికి రేవంత్‌కు సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. 'ఈ మూడేండ్ల కాలంలో రేవంత్ రెడ్డి సొంతంగా కట్టిన భవనం ఒకటైనా ఉందా?' అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ప్రారంభమైన ఫ్లైఓవర్ పనులను పూర్తి చేసి, రిబ్బన్లు కట్ తానే కట్టానని చెప్పుకోవడం చూసి ప్రజలు నవ్వుకొంటున్నారన్నారు. సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి నిర్మాణం కేసీఆర్ హయాంలోనే 80 శాతం పూర్తయిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి ఇకడ పాలనను గాలికి వదిలేసి ఢిల్లీ, కేరళ, లండన్ అంటూ విమానాల్లో చకర్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు.



# వేములవాడ పట్టణాభివృద్ధికి మహర్దశ



**80 అడుగుల రహదారి పనులను పరిశీలించిన విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న ఆలయ అభివృద్ధి,పట్టణ విస్తరణకు సమాన ప్రాధాన్యత**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ 80 అడుగుల రహదారి విస్తరణ పనులు తుది దశకు చేరుకుంటుండటంతో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు,అధికారులు,సంబంధిత కాంట్రాక్టర్‌తో కలిసి రహదారి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రహదారి దీర్ఘకాలం మన్నికగా ఉండేలా సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు.వేములవాడలో ఆధ్యాత్మిక అభివృద్ధి, పట్టణ ప్రగతి రెండూ సమాంతరంగా సాగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.రాజన్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు వేములవాడను ఆధ్యా త్మిక కేంద్రంగా,టెంపుల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటివరకు సుమారు రూ.250 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని,ఆలయ అభివృద్ధి పనులు దాదాపు 55 శాతం,అన్నదాన సత్రం పనులు 50 శాతం వరకు పూర్తయ్యాయని వివ రించారు. అదనంగా రూ.99.40 కోట్ల నిధులు మంజూరు కావడంతో మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల రాకపోకలకు కీలకమైన 80 అడుగుల రహదారి విస్తరణ పనులు పూర్తయితే పట్టణంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పడనున్నాయి.ఈ రహదారి నిర్మాణానికి సుమారు రూ.6.5 కోట్లతో పాటు విద్యుత్ స్తంభాల ఏర్పా టు,లైటింగ్ సదుపాయాల కోసం నిధులు కేటా యించినట్లు విప్ తెలిపారు.రహదారి విస్తరణకు సంబంధించి రూ.47 కోట్లతో జీవో తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. వేములవాడలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మూడో బ్రిడ్జి నిర్మాణ పనులను కూడా వేగవంతం చేసినట్లు ఆది శ్రీనివాస్ వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి  రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వకులాభరణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యమకారుడు సాతూరి వెంకన్నకు
# 'మాదిగ హక్కుల దండోరా' అండ

**పరామర్శించిన రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల, రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ**

**వాస్తవం : ఎల్కతుర్తి**

ఎల్కతుర్తి మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన ప్రముఖ మాదిగ ఉద్యమకారుడు సాతూరి వెంకన్న తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకుని 'మాదిగ హక్కుల దండోరా' సంఘం నాయకులు స్పందించారు. ఆదివారం నాడు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగలు వెంకన్న నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాతూరి వెంకన్న దంపతులు ఇద్దరూ మాదిగ హక్కుల ఉద్యమంలో అత్యంత కీలకమైన భూమిక పోషించారని కొనియాడారు. వారి సేవలను గుర్తుచేస్తూ, యావత్ మాదిగ సమాజం వెంకన్న కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.వెంకన్నకు అత్యుత్తమ, మెరుగైన వైద్యం అందేలా చూసేందుకు తాము ఇప్పటికే నిమ్స్  ఆసుపత్రి వైద్యులతో మాట్లాడామని, అవసరమైన చికిత్స త్వరలోనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుం టామని వెల్లడించారు. అలాగే, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిల ద్వారా ప్రభుత్వం తరపున అవసరమైన ఆర్థిక, వైద్య సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వెంకన్న కుటుంబానికి తక్షణ ఉపశమనంగా నిత్యావసర సరుకులు, బియ్యాన్ని అందజేశారు. చికిత్స నిమిత్తం భవిష్యత్తులోనూ అన్ని విధాలా సహకరిస్తామని, కుటుంబం ఎటువంటి అధైర్యానికి లోనుకావద్దని వారు భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ సలహాదారు, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కొమ్ముల బాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు జనార్ధన్, కవ్వంపల్లి రవి, ముఖ్య నాయకులు సంపత్  పాల్గొన్నారు.



# బెజ్జంకి ఏఎంసీ నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సన్మానం



**వాస్తవం : బెజ్జంకి**

మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగాచైర్మెన్ మాతంగి శిరీష అనిల్, వైస్ చైర్మెన్ పర్ష సంతోష్‌లతోపాటు డైరెక్టర్లు జెల్లా రాజేశ్వరి, దేశరాజు అనిల్, నందికొండ తిరుపతిరెడ్డి,  మైసంపల్లి తిరుపతి, ఇస్కిల్ల ఐలయ్య, జీల లింగం, రెడ్డి రామకృష్ణారెడ్డి, మహమ్మద్ సాదిక్,  కుంట హరికృష్ణ, ఎలకంటి శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి కృష్ణారావు, గుండా వెంకట్ రెడ్డిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల  శ్రీనివాస్, బెజ్జంకి పాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, పార్టీ నాయకులు ముస్కుఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గొర్రె థామస్

**వాస్తవం : ఎల్కతుర్తి**

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన ప్రముఖ దళిత నాయకుడు గొర్రె థామస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు అధికారిక ప్రకటన చేస్తూ, థామస్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఇంతకాలం హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, సంఘ బలోపేతానికి, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకు చేసిన విశేష కృషిని గుర్తించి రాష్ట్ర కమిటీ ఆయనకు ఈ పదోన్నతి కల్పించింది. థామస్ నియామకం పట్ల మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన అంబేద్కర్ వాదులు, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**అంబేద్కర్ ఆశయ సాధనే నా లక్ష్యం: గొర్రె థామస్**

ఈ సందర్భంగా గొర్రె థామస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్ తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గతంలో జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తనకు అండగా నిలిచిన నాయకు లకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఇకపై కూడా అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ఐక్యంగా ముం దుకు సాగుతామని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావే శంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారంద స్వామి, అధికార ప్రతి నిధి ఇసంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షుడు జన్ను నర్సయ్య, ముఖ్య సలహాదారు ఇసంపెల్లి నీలయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు వివేకా నంద, జంగిలి భాస్కర్, వల్లందాస్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కరువు కాలంలో పేదలకు ఆదుకోవాలి

**సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్**




**వాస్తవం : బెజ్జంకి**

ఏల్‌నినో వల్ల వచ్చిన  కరువు వల్ల పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన బెజ్జంకిలో విలేకరులతో మాట్లాడుతూ కరువు మండలాలుగా గుర్తించి ఉపాధి హామీ పనిదినాలను 200 రోజులకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరాడు. కరువు పరిస్థితుల్లో పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నిత్యా వసర ధరలను నియంత్రించి పేదలకు అందుబాటు ధరలో నిత్య వసర సరుకులను  వచ్చేవిధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకో వాలన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆర్థి కం గా ఆదుకోవాలని,  వ్యవసాయ కూలీలకు ప్రక టించిన రూ.12 వేల ఆర్థిక సాయాన్ని అమలు చేయాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోనగిరి శ్రావణ్, దొంతర వేణి  మహేష్, రొడ్డ చరణ్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# బోడుప్పల్లో అంబేద్కర్ జ్ఞానమాల ఒక చారిత్రక ఘట్టం

**విజయవంతంగా**
**401వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల**



**వాస్తవం : మేడిపల్లి :**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 401వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జననాట్యమండలి మాజీ నాయకులు, ప్రజా కవి సంజీవ, రాజనర్సింహ, ప్రొఫెసర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, బీజేపీ నాయకులు గోనే శ్రీనివాస్, బంగారు మైసమ్మ ఆలయ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, బుడిగ జంగాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు తూర్పాటి యాదయ్య, రాష్ట్ర వెంకట్రావు తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సుదీర్ఘమైన నిరాహార దీక్ష కార్యక్రమాలను నిర్వహించి బోడుప్పల్ పేరును రాష్ట్రవ్యాప్తంగా వినిపించేలా చేసిన ఉద్యమ నాయకుడు నత్తి మైసయ్య అదే సంకల్పంతో అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు నడుం బిగించి ప్రతి ఆదివారం నిర్విరామంగా 401 వ ఆదివారాలుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పిస్తూ ఎంతోమంది యువకులు, రాజకీయ నాయకులను చైతన్యపరుస్తున్నారని, సుమారు 7 సంవత్సరాల 6 నెలలుగా అంబేద్కర్‌కు జ్ఞానమాల సమర్పించడం ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టం అని, ఇది స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నయని కొనియాడుతూ నత్తి మైసయ్యను అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులను అభినందించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదివి, అంబేద్కర్ ఆకాంక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇటికల రవీందర్, బోడుప్పల్ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు శివ, రాపోలు వెంకటేష్, గరుగుల యాకయ్య, బందారి సాయి, రాపోలు వెంకటేష్, రామకృష్ణ, జడ శ్రీనివాస్, బెక్కం శివ, చిల్ల అంజయ్య, కంచ సతీష్, వల్లపు శీను, వై శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వాస్తవం : రామగిరి**
వందన హైస్కూల్,లద్నాపూర్‌కు చెందిన 1999--2000 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రామగిరిలోని సాయిరాం గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. 26 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి,పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి,గురువుల పట్ల తమకున్న గౌరవం,కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ముద్దు లక్ష్మణ్,తాటి లక్ష్మణ్,అవధానుల శ్రీనివాస్,శంకర్ సార్,రవికిరణ్ సార్, వెంకటేశ్ సార్,సత్యనారాయణ సార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొని పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ,తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు సైతం తమ పాఠశాల జీవితంలోని మధురానుభూతులను పంచుకుంటూ, గురువులు నేర్పిన క్రమశిక్షణ,విలువలు తమ జీవితాల్లో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ పాత స్నేహబంధాలను గుర్తుచేసుకున్నారు. తమ జీవితాల్లో పాఠశాల రోజులకు ఉన్న ప్రత్యేకతను స్మరించుకున్నారు.



## ఘనంగా ద్వారకా నగర్ కాలనీ ఫేస్-1

# నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**-నూతన అధ్యక్షుడుగా బుడిగ బాలరాజ్ గౌడ్**



**వాస్తవం : మేడిపల్లి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని ద్వారకా నగర్ కాలనీ ఫేస్-1 నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షుడుగా బుడిగ బాలరాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సమాధుల చిన్న కాశయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా పస్తం శెట్టి సందీప్, జనరల్ సెక్రటరీగా మడిగ కిషోర్, కోశాధికారిగా పొడిశెట్టి శ్యాం కుమార్, జనరల్ సెక్రటరీలు నారి శివ, తట్టారి శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా పొత్తగానీ మధు గౌడ్, మధును ఆంటోనీ, మేకల క్రాంతి కుమార్, చాగంటి శ్రీనివాస్, పొన్నగంటి భాస్కర్, భయ్యా యాదగిరి యాదవ్ తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బుడిగ బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా అందరిని కలుపుకొని నూతన కమిటీ సభ్యులందరూ సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.






# మానవత్వం చాటిన డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు

**-రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతికి సాయం**



**వాస్తవం : చందుర్తి**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు నిరూపించారు. ఆదివారం చందుర్తి పర్యటన ముగించుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో చందుర్తి శివారులో బైక్ అదుపుతప్పి గాయాలపాలైన యువతిని గమనించిన వికాస్ రావు వెంటనే స్పందించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌ను రప్పించి, గాయపడిన యువతిని సమీపంలోని వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ప్రమాద సమయంలో బాధితురాలికి సకాలంలో సహాయం అందించి, వైద్యం అందేలా చొరవ చూపిన డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు మానవత్వాన్ని చాటినందుకు పలువురు అభినందించారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వికాస్ రావు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ద్వారా తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.

**బోడుప్పల్లో ఎమ్మెల్సీ ఎన్నికల**

# ఓటర్ నమోదు సమీక్ష సమావేశం

**ముఖ్య అతిథిగా**
**మేడ్చల్ అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి క్యామ మల్లేశం**




**వాస్తవం : మేడిపల్లి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ 10లో బోడుప్పల్లో మాజీ జెడ్పిటిసి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ని యోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణ, ఓటర్ నమోదుకు సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి క్యామ మల్లేశం పాల్గొని బీఆర్ఎస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని, పాత గ్రాడ్యుయేట్ ఓటర్ల లిస్టు ప్రకారం పూర్తి వివరాలు సేకరించి, అర్హత గల ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు అయ్యేవిధంగా చూడాలని నవంబర్ 6వ తేదీ చివరి తేదీ కాబట్టి ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, బందారం శ్రీధర్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎస్‌హెచ్ఓ ప్రవీణ్‌కు

# బీజేపీ నాయకుల సన్మానం

**వాస్తవం : వర్ధన్నపేట**



వర్ధన్నపేట పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్‌హెచ్ఓ భోగం ప్రవీణ్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీజేపీ మండల అధ్యక్షుడు అడప రాజు ఆధ్వర్యంలో నాయకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, జిల్లా నాయకుడు కొండేటి సత్యం,నాంపల్లి యాకయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పెండోట పవన్ (మహంత్), సీనియర్ నాయకులు నాంపల్లి యాకయ్య, పెద్దూరి రాజు, సంపత్, దుర్గయ్య, తేజ నాయక్, నార్ల రాము, కార్తీక్, మచ్చ రాజు, శ్రీరాముల సంపత్ పాల్గొన్నారు.



### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై

# బీఆర్ఎస్ నేతల సన్నాహక సమావేశం

**వాస్తవం : రాజేంద్రనగర్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై బీఆర్ఎస్ నేతలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆదివారం కాటేదాన్ డివిజన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి హాజరయ్యారు. కాటేదాన్, మైలార్దేపల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రులు ఓటరుగా నవంబర్ ఆరు లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ నమోదుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని నాయకులను కోరారు. ఓటర్ నమోదు ప్రక్రియలో కాటేదాన్, మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షుల పనితీరును ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, జలిగం చిత్తారి, జీవన్ దాస్, ఎడ్ల కాడి సూర్యం, మైసిరెడ్డి, బండ రాజేష్ యాదవ్, వాసు బాబు, మహిళా నాయకురాలు లక్ష్మి రాజ్, బాలరాజు యాదవ్, కొంపల్లి జగదీష్, చిరంజీవి, భాస్కర్, వెంకటరమణ, అనిల్, సరితా, మహేష్, మహేందర్, ముదిరాజ్, సునీల్, మోహన్, రామస్వామి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు మత ప్రార్థనల్లో ఘనంగా నివాళులు

**వాస్తవం : శంకరపట్నం**





పోలీస్ ఫ్లాగ్ డే వీక్‌ను పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులకు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలతో నివాళులర్పించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హుజురాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, కేశవపట్నం పోలీస్ సిబ్బంది కలిసి కొత్తగట్టు మ త్స్యగిరీంద్ర స్వామి ఆలయంతో పాటు కేశవపట్నంలోని మసీద్-ఏ-ఇక్బాల్ బియాబానీ మసీదు, చర్చిలో ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీ సు అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం, ఆత్మస్థైర్యం కలగాలని ఆకాంక్షించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.దేశ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన అమరవీరుల సేవలు చిర స్మరణీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి నిస్వార్థ సేవలు, త్యాగాలు పోలీస్ శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలిపారు. అమర పోలీసుల కుటుం బాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని పేర్కొంటూ, వారి త్యాగాలను సమాజం ఎప్పటికీ గౌరవంగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.అన్ని మతాల ప్రార్థనా స్థలాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా మత సామరస్యం, సోదరభావం, శాంతి సందేశాన్ని చాటుతూ పోలీసు అమరవీరుల త్యాగాలకు ఘనంగా నివాళులర్పించారు.



## పేద విద్యార్థినికి వైద్య విద్యకు ఆర్థిక సహాయం

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన బీడీఎస్ విద్యార్థిని పూడూరి గ్లోరికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వికాస్‌రావు ఆదివారం ప్రతిమ ఫౌండేషన్ ద్వారా రూ.45 వేల ఆర్థిక సహాయం అందించారు.పేద కుటుంబానికి చెందిన గ్లోరి నీట్‌లో అర్హత సాధించి ఖమ్మంలోని ఓ కళాశాలలో బీడీఎస్ కోర్సులో సీటు సంపాదించింది.అయతే ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు అవసరమైన ఖర్చులను భరించలేకపోతున్న విషయాన్ని తెలుసుకున్న వికాస్‌రావు హన్మాజీపేట గ్రామానికి వెళ్లి ఆమెకు రూ.45 వేల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా గ్లోరి ఉన్నత చదువులు పూర్తి చేసి, మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని వికాస్‌రావు ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం అందించిన వికాస్‌రావుకు గ్లోరి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంకె మధు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో నేడే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దసరా పండుగ తర్వాత వచ్చే పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ కొనసాగుతుంది. బ్రహ్మోత్సవాలకు సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుంది. సంప్రదాయంగా శాస్త్రోక్తంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి మారుతీ రావు తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో పాటు సమీప మండలాల నుండి భారీ సంఖ్యలో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చి స్వామిని దర్శించుకుని రథోత్సవాన్ని తిలకించి ప్రాప్తులు కానున్నారు. బ్రహ్మోత్సవానికి ముఖ్య అతిథులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జోగు రామన్నతో మనోహరాబాద్ బీఆర్ఎస్ నేతల భేటీ



**వాస్తవం : మనోహరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర మాజీ అటవీ శాఖ మంత్రి జోగు రామన్నను మనోహరాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ ఆధ్వర్యంలో నాయకులు మాజీ మంత్రిని కలిసి పలు రాజకీయ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి,ప్రస్తుత రాజకీయ పరిణామాలపై జోగు రామన్నతో తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఈ సందర్భంగా సూచించినట్లు ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ పేర్కొన్నారు.ఈ భేటీలో మెదక్ జిల్లా మాజీ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేణు కుమార్‌తో పాటు మంచి సాయి కుమార్,మధు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైనాలను పరామర్శించిన లొంక కేసారం సర్పంచ్



**వాస్తవం : రామగిరి :**

కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజును,రామగిరి మండల,లొంక కేసారం గ్రామ సర్పంచ్ వీరగోని రమాదేవి శ్రీనివాస్ పరామర్శించారు.గత ఐదు రోజుల క్రితం వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య మృతి చెందారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,ఆత్మకు శాంతి కలగాలని వారు ప్రార్థించారు. సాంబయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.






## కంకర రోడ్డు వేయడానికి శతాబ్దాలు పడితే

# డాంబర్ వేయడానికి ఇంకెన్ని రోజులో?

**వాస్తవం : కాసిపేట**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం లోని దుబ్బగూడెం గ్రామంలో కొన్ని ఇండ్లు అటు ముత్యంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తే, మరికొన్ని ఇండ్లు కోమటిచేను గ్రామ పంచాయతీ పరిధిలోకి వస్తాయి. అయితే ఈ గ్రామానికి గత కొన్ని సంవత్సరాల నుంచి సరైన రోడ్డు మార్గం మాత్రం నిర్మించబడలేదని దుబ్బగూడెం ప్రజలు వాపోతున్నారు. ఈ విషయం గురించి గ్రామప్రజలు మాట్లాడుతూ తమ ఊరు పొందినప్పటి నుంచి 2023 వరకు, తమ గ్రామానికి సరైన రోడ్డు లేదని, 2024లో కాలిబాటగా ఉన్న రోడ్డును విస్తరించి దానిమీద కంకర వేశారని అన్నారు. అయితే ఆ కంకర రోడ్డు మీదగా వాహనాలు నడపడం వలన తమ వాహనాలు చెడి పోతున్నాయని, భారీ వాహనాలు వచ్చినప్పుడు రోడ్డు మీద ఉన్న కంకర తొలగిపోయి రోడంత గుంతల మయమైందని చెప్పుకొచ్చారు. కంకర వేసినాక వాహనాల రాకపోకలవలన విపరీతమైన దుమ్ము ధూళి లేచి తాము శ్వాసకోశ వ్యాధులకు గురి అవుతున్నామని,ఇప్పుడు తమ పరిస్థితి" పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు" అయిందని తమ బాధను వెల్లపుచ్చుతున్నారు. ఈ విషయం గురించి ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోయిందన్నారు, తమ ఊరు పొందినప్పటి నుంచి గ్రామానికి కంకర రోడ్డు వేయడానికి చాలా సంవత్సరాలు పట్టిందని ఇక ఈ కంకర రోడ్డు మీద డాంబర్ వేయడానికి ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందో తెలవడం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు తమ గ్రామానికి ఎన్నికల సమయంలో వచ్చిన రాకేనని ఇప్పటివరకు తమ గ్రామం వైపు కన్నెత్తి చూడలేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధికారులకైతే తమ గ్రామం ఒకటి కాసిపేట మండలంలో ఉందని వారికి తెలుసో లేదో అని, ఇప్పటివరకు ఏ అధికారి తమ గ్రామ అభివృద్ధి కోసమై తమ గ్రామానికి వచ్చిన దాఖలాలు లేవని మండి పడ్డారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు,మరియు సంబంధిత అధికారులు ఈ సమస్యను స్వయంగా పరిశీలించి వీలైనంత తొందరగా కంకర రోడ్డు మీద డాంబర్ వేసి రోడ్డుని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

## సర్వసభ్య సమావేశం నిర్వహించిన

# వివిధ ఆలయ కమిటీ సభ్యులు

**వాస్తవం : జూబ్లీహిల్స్**



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ కృష్ణ నగర్‌లో ఉన్న వివిధ ఆలయాలు అయిన శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయం, శ్రీ కనకదుర్గ మాత శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఆదివారం శ్రీ కృష్ణా నగర్ ప్రసన్నాం జనేయ స్వామి ( హనుమాన్ టెంపుల్)ఆలయ కమిటీ ప్రాంగణంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ జెఏసి చైర్మన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే తండ్రి వి.చిన్న శ్రీశైలం యాదవ్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశమునకు మొదటి నుండి ఆలయ అభివృద్ధికై తోడ్పాటు పడి సహకరించిన మహారాజ పోషకులు, రాజ పోషకులు, ఆలయ శాశ్వత సభ్యులు కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు సమావేశానికి హాజరైన అతిథులు అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ స్వాగతం పలికారు. వచ్చిన అతిథులందరికీ శాలువాతో ఘన సన్మానం చేశారు కమిటీ సభ్యులు. వచ్చిన అందరికీ మాట్లాడే అవకాశం కల్పించారు కమిటీ సభ్యులు. చిన్న శ్రీశైలం యాదవ్ వారి విలువైన సందేశం ఇచ్చారు.మహారాజ పోషకులు, రాజపోషకులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తోడ్పడ్డామని, కమిటీ సభ్యులు అండగా ఉండటం వల్లనే ఆలయాలు అభివృద్ధి చెందాయని అన్నా రు. ఈ సమావేశంలో శ్రీకృష్ణ నగర్‌లో ఉన్న వివిధ ఆలయాలలో సేవ చేసే అవకాశం ఇవ్వండి అని సమావేశానికి హాజరైన కొందరు(మహిళలు, యువకులు ,)అతిథుల సమక్షంలో కోరారు. ఎవరైతే సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారో వారు కమిటీ వారికి వినతి పత్రం రాసి సమర్పించాలని, కమిటీ సభ్యులు పరిశీలించి సేవ చేసే అవకాశం ఉన్న అందరికీ అవకాశం కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశానికి హాజరైన అందరికి ధన్యవాదాలు తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు. ఈ.ఎల్.రామయ్య, పి.నర్సింహులు, ఎస్.నారాయణ, పి.కృష్ణమూర్తి,మల్లారెడ్డి, ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న అందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు ఆలయ కమిటీ సభ్యులు. వివిధ ఆలయాల కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉండి ఈ సర్వ సభ్య సమావేశం విజయవంతం చేశారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్టు సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH
TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5ఏండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను
వాస్తవం
అదుపులేని విమర్శలు
అనవసర శపథాలు
సీఎం నోటి నుంచి ఆ మాటలా?
వివరాలకు..
9618616110
8074124190
వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా

ఎం.ఎన్ రెడ్డి
మిల్క్ ప్రొడక్ట్
కరీంనగర్ డెయిరీ
తాజా పాలు, పాల పదార్థాలు
నాణ్యమైన పాలు, పెరుగు, ఇతర పాల పదార్థాల కోసం
సంప్రదించండి
ఎం. నరేందర్ రెడ్డి
కాశిబుగ్గ
వరంగల్
phone:
9866815393
మా లక్ష్యం... మీ ఆరోగ్యం

జర్నలిస్టు సంక్షేమ సంఘం
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయండి

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**వాస్తవం : శంకరపట్నం :**

రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు.మానకొండూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆదివారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చైర్మన్‌గా రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్‌గా రేమిడి శ్రీనివాస్ రెడ్డితోపాటు నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీని సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రైతు పక్షపాతిగా పనిచేశారని,ఆయన బాటలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పయనిస్తున్నారని చెప్పారు.రేవంత్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి అయ్యాక తొలి సంతకం ఉచిత విద్యుత్ పై చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని కవ్వంపల్లి చెప్పారు. పంటల సాగు, మందుల కొనుగోళ్లకే పెట్టుబడి సరిపోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అంతేకాకుండా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నారని,ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, అలాగే 24 గంటల్లోనే కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బు రైతులకు జమ అవుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. రైతులను మరింత ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తున్నదని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేపట్టిన సంక్షేమ పథకాలతో రైతుల కళ్ళల్లో సంతోషం, ఆనందాన్ని చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కనుకనే రైతు సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పాటు పడుతున్నాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.కష్టపడితే గాని పదవి ఇవ్వలేని ఈ రోజుల్లో పదవుల పంపకం కత్తి మీద సాములా మారిందని ఎమ్మెల్యే సత్యనారాయణ పేర్కొన్నారు. గత సంవత్సర మానకొండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఒక బీసీ బిడ్డకు ఇవ్వగా, ఈసారి ఎస్టీ బిడ్డకు అవకాశం కల్పించినట్లు ఆయన వివరించారు. కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు తప్పక వస్తాయని అని చెప్పారు.నూతన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏఎంసి చైర్మన్ గా రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ గా రేమిడి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు గా ఎర్రాల కవిత, తమ్మిశెట్టి రాజేశ్, రామినేని రమణ, కనకం అశోక్, రేపాక రాజేశ్వర్, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మందల సంపత్ రెడ్డి, ముక్కెర సతీష్ కుమార్, ఆరవేణి రామాంజయ్య, దూలం వీరస్వామి, విశ్వనాథుల వీర కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పదవుల పంపకంతో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ సమతుల్యత పాటిస్తున్నారని కొని కొనియాడారు.ఇది ఆహ్వానించదగ్గ పరిణామమని, ఇదే వొరవడిని కొనసాగించాలని ఆయన కోరారు. మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ రేవెల్లి రాజలింగం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులకు చేస్తే ఎందుకు శాయశక్తుల ప్రయత్నిస్తానని చెప్పారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడతానాని ఆయన హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతుబిడ్డగా తనకు ఈ పదవి నాకు దక్కిందని, ఎందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో దళారీ వ్యవస్థ లేదని, రైతులకు అన్ని రకాల పేర్లు జరుగుతు న్నాయని చెప్పారు. ఎల్ నినో ప్రభావం రానున్న రోజుల్లో తీవ్రంగా ఉండబోతున్నదని, ఈ నేపథ్యంలో రైతులు మరింత అప్రమత్తంగా ఉంటూ కరెంటు, నీటిని పొదుపుగా వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారితోపాటు తహసిల్దార్ కె.విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య(మాన కొండూర్), ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి (ఊటూరు), గంగుల రామ్ రెడ్డి, రెడ్డి(గట్టు దుద్దెనపల్లి), రొంటాల లక్ష్మారెడ్డి(దేవంపల్లి), కీసర సంపత్ (తాడికల్), ఊట్కూరి వెంకటరమణారెడ్డి (ఇల్లంతకుంట), ఒగ్గు దామోదర్ (బెజ్జంకి), ఏఎంసి చైర్మన్లు మాతంగి శిరీష అనిల్, అంతగిరి సాహిత్య వినయ్ కుమార్,సర్పంచుల ఫోరం మండల చైర్మన్ పెంచాల కిషన్, పార్టీ రావుతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





# త్యాగాల చరిత్రకు సజీవ సాక్ష్యం

**హుస్నాబాద్ అమరవీరుల స్తూపం**
**ప్రజా గాయకుడు గద్దర్‌చే ఆవిష్కరణ, ఆసియా ఖండంలోనే రెండవ అతి పెద్ద స్తూపంగా గుర్తింపు.**

**వాస్తవం : హుస్నాబాద్ :**

పోరాటాల పురిటిగడ్డ హుస్నాబాద్ గుండె చప్పుడు, అమరుల త్యాగానికి ప్రతిరూపం, త్యాగాల శ్వాస, తరాలు మారినా చెరగని త్యాగం ఇవన్నీ హుస్నాబాద్ లోని అమరవీరుల స్థూపం యొక్క ప్రాముఖ్యతను, స్థానిక గర్వాన్ని ప్రతిబింబించేలా హుస్నాబాద్ నడిబొడ్డున నిర్మించిన అమరవీరుల స్థూపానికి అక్టోబర్ 25 తో 36 ఏళ్లు పూర్తయ్యాయి. ఆసియా ఖండంలోని రెండవ అతిపెద్ద స్థూపంగా పేరుగాంచి హుస్నాబాద్ కు పేరు తెచ్చి పెట్టినటువంటిదే ఈ అమరవీరుల స్థూపం. మావోయిస్టు చరిత్ర పుటలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎర్రజెండాలతో ఎరుపెక్కి వేలాది గొంతులు దిక్కులు పిక్కటిల్లేలా సమసమాజ స్థాపనే ధ్యేయంగా పెత్తందారి భూస్వామ్య కబంధ హస్తాల నుండి పీడిత ప్రజల విముక్తి కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం రక్తం ధార పోసిన అమరవీరులను స్మరించుకుంటూ 1972 నుండి 1989 మధ్య కాలంలో పీపుల్స్ వార్ ఉద్యమంలో అమరులైన 88 మంది విప్లవకారుల జ్ఞాపకార్థం పీపుల్స్ వార్ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు గుర్తుగా 88 అడుగుల ఎత్తుతో పీపుల్స్ వార్ పార్టీ సానుభూతిపరులు, ప్రజల సహకారంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. పీపుల్స్ వార్ ఉద్యమానికి ఆటుపోట్లుగా నిలుస్తుందని భావించిన నక్సలైట్లు స్థూపాన్ని నిర్మించగా, అప్పటి నక్సలైట్ల జిల్లా కార్యదర్శి సందే రాజమౌళి ఆధ్వర్యంలో సుమారు రూ. 12 లక్షల వ్యయంతో రాజస్థాన్ నుండి నల్ల గ్రానైట్ రాయితో స్థూపాన్ని రూపొందించి, స్తూపం పై భాగంలో విప్లవ చిహ్నంగా 110 కిలోల బరువైన ఎర్రటి సుత్తి,కొడవలిని అమర్చారు. ఆసియా ఖండంలోని చైనాలో గల తియాన్మేన్ స్క్వేర్ స్తూపం తర్వాత రెండవ అతిపెద్ద స్థూపంగా పేరుగాంచిన ఈ స్థూపాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. కాగా 1990 అక్టోబర్ 25న ముఖ్యఅతిథిగా ప్రజా గాయకుడు గద్దర్ తో పాటు విప్లవ కవి వం-వరరావు, పౌర హక్కుల నేత బాలగోపాల్ విచ్చేయగా అమరుడైన పులి రాములు తండ్రి పులి మల్లయ్య గౌడ్ చేతుల మీదుగా ఈ స్థూపాన్ని ఆవిష్కరించారు. కానీ పదేళ్ల అనంతరం అనగా 2000 సంవత్సరంలో ప్రభుత్వ మరియు పోలీసు చర్యల్లో భాగంగా చారిత్రాత్మకమైన విప్లవ అమరుల స్థూపాన్ని ఆపరేషన్ గ్రీన్ టైగర్స్ పేరుతో డిటోనేటర్లతో కూల్చివేశారు. అయితే స్తూపం నేలమట్టమైనప్పటికీ ఈ శిథిలాలు నక్సలైట్ల ఉద్యమ చరిత్రకు, అమరులైన పోరాట వీరుల త్యాగాలకు, అణగారిన ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటాలకు, అమరవీరుల త్యాగాలకు నిలువెత్తు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నది. పోరాటాల పురిటి గడ్డ హుస్నాబాద్ కు ప్రపంచవ్యాప్తంగా పేరొచ్చింది మాత్రం అమరవీరుల స్మారక స్తూపంతోనే అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.









